



# ప్రైవేటుకు ధీటుగా చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల

**భారతీయ సాంప్రదాయానికి ప్రతీక ముగ్గు**

**జీ న్యూస్ నడికుడ:** భారతీయ సాంప్రదాయానికి ప్రతీకలు ముగ్గులను చెప్పవచ్చని నడికూడ మండలం ఎంపీఓ మార్గవి అన్నారు. నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ముగ్గుల పోటీని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నడికూడ మండలం ఎంపీఓ మార్గవి మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి ఇంటి లోపల అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సాంప్రదాయమన్నారు. స్త్రీలు ఇంటి ముందు పేడ నీటితో కల్లాపి జల్లి, తడిగా ఉండగానే పిండితో ముగ్గులు వేస్తారని, గచ్చులు వేసిన ఇంటి వెలుపలి, లోపలి భాగాలలో ముగ్గు రాళ్ళను గాని, సుద్దముక్కలను గాని తడిపి వేస్తారన్నారు. ఆధునిక కాలంలో ఇంటి లోపలి ముగ్గులు కొందరు పెయింట్ తో వేస్తున్నారని, ఇవి రోజు వేసుకోనవసరం లేకుండా కొంతకాలం చెరిగిపోకుండా ఉంటాయన్నారు. కొన్ని రకాల పింగాణి పలకకు ముగ్గు డిజైన్లు శాశ్వతంగా ఉండేటట్లు గదులలో మధ్యన, గోడల అంచుల వెంబడి వేసుకుంటున్నారన్నారు. ఎన్ని వేసినా ఇంటి ముందు పండుగల వేల రంగురంగులతో వేసే హరివిల్లు లాంటి ముగ్గులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రైవేటుకు దీటుగా చర్లపల్లి పాఠశాల నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున విద్యార్థుల ఫోటోతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ కున్సోత్ హనుమంతరావు, ఎంపీఓ మార్గవిలు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులతో కూడిన క్యాలెండర్ను ముద్రించడం అభినందనీయమన్నారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తుందని పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లకవత్ దేవ, పుల్లూరి రామకృష్ణ, అరుణ్ కుమార్, కందికట్ల రమ, భీముడి లక్ష్మి , నందిపాటి సంధ్య, వద్యార్థి, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# కేటీఆర్ బలుపు తగ్గించుకొని మాట్లాడు



- సిరిసిల్ల మానేరు ఒడ్డుకు నిన్నే ఉరితీయాలి
- మానేరు ఇసుకను పందికొక్కులా తిన్నావు

**జీ న్యూస్ కరీంనగర్:** మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేల కోట్లు సంపాదించుకున్న కేటీఆర్ బలుపు తగ్గించు కొని మాట్లాడాలని లేనట్లయితే కాంగ్రెస్ కార్యకర్తలచేతిలో బుద్ధి తప్పదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. బుదవారం ఆయన పట్టణంలో నిర్వహిం చిన పాత్రికేయుల సమావేశంలో కేటీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీని, సీఎం రేవంత్ రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉరితీయాల్సింది రాహుల్ గాంధీని కాదని, మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేలకోట్లు సంపాదించిన కేటీఆర్ నే మానేరు నది ఒడ్డుకు ఉరితీయాలన్నారు. నేరెళ్ల దళిత బిడ్డలను కేటీఆర్ ఇసుక లారీలతో గుద్దించిన విషయం ప్రజలు మరువలేదని, తెలంగాణ సంపదను చెరపట్టారని అందుకే కేటీఆర్ నే ఉరి తీయాలన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లను విమర్శించే స్థాయి కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన జరుగు తుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. కేటీఆర్, కెసిఆర్ కుటుంబ బండారాన్ని, వేలకోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని ఆ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితనే బయట పెడుతుంటే, కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నారన్నారు. పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేనోడు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. నోరు దగ్గర పెట్టుకోకపోతే కేటీఆర్ కు గుణపాఠం చెప్తామని, ఎక్కడ దొరికితే అక్కడ ఉరికించి కొడతామని, కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బల రుచి చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కేసీఆర్ ను గెలిపిస్తే, జీతం తీసుకుని ఫామ్ హౌస్ లో పడు కుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలు కేకే మహేందర్ రెడ్డి సీటును సిరిసిల్లలో కేటీఆర్ లాక్కొని అత్తెసరు మెజారి టీతో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాడని, అలాంటి కేటీఆర్ కు రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కేటీఆర్ కు తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు హెచ్చరించారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ పేరిట భారీ దోపిడి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**జీ న్యూస్ కరీంనగర్:** స్మార్ట్ సిటీ పేరిట గత ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుందని, తక్షణమే ఆ నిదుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ, తీగల వంతెన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కోట్ల రూపాల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు ఎక్కడ కనిపించడం లేదని కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో భారీ కుంభకోణం జరిగిందని, అవినీతి జరిగిందని ఆరోపించారు. తీగల వంతెన పనుల్లో భారీ అంచనా వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని పంచుకున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ స్మాల్ సిటీ, తీగల వంతెనపైన విచారణ చేపట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ కేసులో నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలతో స్మార్ట్ సిటీ పై తీగలు వంతెన నిర్మాణంపై విచారణ కమిటీ వేస్తామని, ఆ విచారణ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. భారీ కుంభకోణం వెనుక దాగిఉన్న అవినీతి కి పాల్పడిన ప్రజా ప్రతినిధులపై కేసు నమోదు చేసి జైలుకు పంపి విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మోగురం మిరియా, మహిళా నాయకురాలు లలిత, నాయకులు కొమురయ్య, ముత్యం అశోక్ రెడ్డి, లింగయ్య, వినోద్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



**జీ న్యూస్, రాయికల్(జగిత్యాల) :** మాద కద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములవ్వాలని ఎస్పీ అశోక్ కుమార్ అన్నా రు. రాయికల్ మండల కేంద్రంలో ఆర్ఆర్ గార్డన్స్‌లో జిల్లా పోలీస్ శాఖ, రాయికల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యా లకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్ పూర్తిగా నాశనమవుతుందని హెచ్చరించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్ర మాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.మాదక ద్రవ్యా లను నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకర మైన, సురక్షితమైన భవిష్యత్తును అందించాల నే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా విద్యా సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువ తను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, అందులో భాగంగా విద్యా సంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా సహకరించాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవ గాహన పెంపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మేము డ్రగ్స్ తీసుకోము.. బంధు మిత్రులు, స్నేహితులు, చుట్టుపక్కల వారు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూ సుకునే బాధ్యత మాదే.. డ్రగ్స్ వల్ల కలిగే అన ర్థాల గురించి వారికి అవగాహన కల్పిస్తా మ న్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషా ద్రి నిరెడ్డి, డీఎస్పీ రఘుచందర్, రూరల్ ఇన్ స్పె క్టర్ సుధాకర్, ఎస్సైలు సుధీర్‌రావు, గీత, కృష్ణ, ఎంఈవో శ్రీపతి రాఘవులు, తహసీల్దార్ నాగా ర్జున, జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యాయులు,

# మహిళా సంఘాల రుణాల రికవరీపై దృష్టి సారించాలి

**జీ న్యూస్, పెద్దపల్లి :** మహిళా సంఘాల రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించా లని, కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో సెర్ప్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. ధర్మారం, ఎలిగేడు, ముత్తా రం, శ్రీరాంపూర్‌లో రుణాల పంపిణీ తక్కువగా ఉం దని, ఆ మండలాలపై శ్రద్ధ వహించాలన్నారు. మహి ళా సంఘాల రుణాల రికవరీని ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాలపై రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయా లని, అవసరమైతే వారి ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా లబ్ధిదారులు నిర్మాణం ప్రారం భించడం లేదన్నారు. అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇండ్ల నిర్మా ణం ప్రారంభించేలా చూడాలని, లేనిపక్షంలో రుణ రిక వరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల ఇండ్లను రద్దు చేస్తామని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మహిళా సంఘాలకు కమీషన్ పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొందరు అలాట్‌మెంట్‌కు మించి రైస్‌మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావ ద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. వీఓఏ భవనాల నిర్మా ణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాద నలు జనవరి నాటికి పంపాలన్నారు. వీహబ్‌ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

# మినీ మేడారంగా సమ్మక్క -సారలమ్మ జాతర

**జీ న్యూస్, గోదావరిఖని:** గోదావరి వద్ద సమ్మక్క -సారలమ్మ జాతర మినీ మేడారం జాతరలా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చెప్పారు. బుధవారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద వన దేవతల పునః ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ మేడారంను తలపించేలా గోదావరి ఒడ్డున సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ సహకారంతో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నీ ఏర్పాట్లను చేసినట్టు, రూ.6.5కోట్లతో సుందరంగా జాతర ప్రాంగణాన్ని తీర్చిదిద్దినట్టు ఆయన చెప్పారు. లైటింగ్, విద్యుత్, శానిటేషన్, భద్రతపై అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు 5లక్షల నుంచి 6లక్షల మంది వస్తారన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. గోలివాడ జాతరకు కూడా రూ.1కోటి కేటాయిం చినట్టు పేర్కొన్నారు. జాతరలో జరు గుతున్న పనులను పరిశీలించి అధికా రులకు పలు సూచనలు చేశారు. పుష్కరఘాట్ అపరిశుభ్రంగా కనిపిం చడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ మడత రమేష్, ఏసీఓ సుప్రియ, ఈఓ కాంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగ స్వామి, కొలిపాక సుజాత, పెద్దెల్లి ప్రకాష్, తేజస్విని, గుండేటి రాజేష్, సింగరేణి శ్రీనివాస్, జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి రవీందర్‌రెడ్డి, రాజయ్య, మోహన్‌రెడ్డి, నర్సింగారావు, మల్లేష్, కోయ పూజారులు పాల్గొన్నారు.

